News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :188 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 22, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎస్సారెస్పీ కాలువలు కనుమరుగు

### కొన్నిచోట్ల ఆక్రమణలు..మరికొన్నిచోట్ల పూడ్చివేతలు..





సీకే న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు,తిరుమలాయపాలెం న్యూస్.

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి, సోలిపురం, ముజాహిద్ పురం గ్రామంల రెవెన్యూ పరిధిలో ఎస్సారెస్పీ పిల్ల కాలువల ఆనవాళ్లు కనిపించడం లేదు.. కొన్ని యదేచ్ఛగా ఆక్రమించగ.. మరికొన్ని మట్టితో పుడుకుపోయాయి.. ఇరిగేషన్ అధికారులు నిర్వహణ గాలికి వదిలేయడంతో.. నీటి సరఫరానే లేకుండా ఎస్సారెస్పీ పిల్ల కాలువలు పూడ్చివేతకు గురవుతున్నాయి.. మరిపెడ బంగ్లాలోని (21ఆర్ ఆఫ్ 3 ఆర్ )కెనాల్ కాలవ ద్వారా ఎస్సారెస్పీ నీళ్ళు అందుతుండగా.. ఆ కెనాల్ కు సంబంధించిన కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం గ్రామంలోని పిల్ల కాలువలన్ని మూసుకుపోయాయి.. ఓవైపు భూములకు రేట్లు పెరగడంతో కొందరు రైతులు కాలువలను ఆక్రమించుకోగా.. మరికొన్నిచోట్ల కాలవల్లో చెట్లు పెరిగి పూడ్చివేతకు గురయ్యాయి..

వివరాలు 2లో..



- కాకరవాయి, ముజాహిద్ పురం,సోలిపురం రెవిన్యూ లో ఎస్సారెస్పీ కాలువ పూడ్చివేతలు.
- నిర్వహణను గాలికొదిలిన ఇరిగేషన్ అధికారులు.
- చివరి ఆయకట్టుకు అందని నీరు..

## కుట్రలకు పాల్పడే వారిని బయటపెట్టాలని కోరితే..

### నాపైనే కక్షకట్టారు



హైదరాబాద్: సింగరేణి బొగ్గు గని కార్మికులకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ రాశారు. టీవీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. “ రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు.

వివరాలు 2లో..

## బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుంది

### ఏపీ మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



ఏపీ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి డీఎల్ రవీంద్ర రెడ్డి బనకచర్ల ప్రాజెక్టుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలా కాలం తర్వాత మీడియా ముందుకు వచ్చిన ఆయన సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు పేరు రావాలనే పోలవరం నుంచి బనకచర్ల ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. పోలవరం బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుందని అన్నారు డీఎల్. చంద్రబాబు రాజోలు నుంచి నీరు ఇస్తానని రూ. 3 వేల కోట్ల విలువైన హామీలు ఇచ్చారని అన్నారు. రాజోలుకు ఇచ్చే రూ. వెయ్యి కోట్లు లేనప్పుడు రూ.80 వేల కోట్ల బనకచర్ల ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు డీఎల్. రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన పనులు ఏమీ జరగడం లేదని అన్నారు. అలగనూరు ప్రాజెక్టు గురించి ఒప్పుకుంటాము

వివరాలు 2లో..

## అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై

## సీఎం చంద్రబాబు ఆగ్రహం

- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి తీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే సహించేది లేదని గట్టి హెచ్చరిక
- అధ్యాపకులను వేధిస్తున్నారంటూ దగ్గుపాటిపై సీఎంకు అందిన ఫిర్యాదులు
- ఏడుగురు ఎమ్మెల్యేల ప్రవర్తనపై అధిష్ఠానం ఆందోళన



వివరాలు 2లో..

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై చర్యలు..

## సభలో చర్చించాకా.. ముందా?

- స్పష్టత ఇస్తేనే కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్‌లపై ముందుకెళ్లగలం
- ప్రభుత్వానికి సూచించిన హైకోర్టు
- విచారణ నేటికి వాయిదా



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించిన తర్వాత చర్యలు మొదలుపెడతారా.. లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్పజాలమని పేర్కొంది. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ ఇప్పటికిప్పుడు ఏమీ చెప్పలేనని, సోమవారానికి వాయిదా వేస్తే చెప్పగలనని అన్నారు. నివేదికను అధికారికంగా విడుదల చేశారా

వివరాలు 2లో..

## సినీ కార్మికుల సమ్మెకు

## శుభం కార్డు...

### వేతనాల పెంపునకు నిర్మాతల అంగీకారం

- గత 18 రోజులుగా కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మెకు తెర
- కార్మికుల వేతనాలు 22.5 శాతం పెంచేందుకు నిర్మాతల అంగీకారం
- సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఫలించిన చర్చలు
- రేపటి నుంచి యథావిధిగా సినిమా షూటింగులు
- మూడేళ్లలో దశలవారీగా వేతనాల పెంపు ఒప్పందం
- 30 శాతం పెంపు డిమాండ్ చేయగా, 22.5 శాతానికి ఇరువర్గాల అంగీకారం

వివరాలు 2లో..

గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం



## మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం



- మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు
- రూ.400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి
- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైడ్రా చర్యలు
- కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి

వివరాలు 2లో..

హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ.400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని

## ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కే ఓటు వేసాం

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికో ప్రకటించిన బొత్స సత్యనారాయణ
- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి వైసీపీ మద్దతు
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన పార్టీ వైసీపీ అని స్పష్టీకరణ

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అధికార ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించినట్టు వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు.

వివరాలు 2లో..



# ఎస్సారెస్పీ కాలవలు కనుమరుగు..

**పట్టించుకోని ఆఫీసర్లు..**

ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రతి పల్లెలో అప్పట్లో ఎస్సారెస్పీ పిల్ల కాలువలు నిర్మించారు. కాకరవాయి గ్రామం నుంచి ముజాహిద్ పురం, సోలిపురం గ్రామాల నుంచి రెండు పిల్ల కాలువలు విస్తరించి ఉన్నాయి.. ప్రస్తుతం ఆ కాలవలు కబ్జాకు గురికావడం, మట్టితో పుడుకపోవడంతో ఒకదానికొకటి కనెక్షన్ లేకుండా పోయాయి.. దీంతో ఆ కాలువలకు నీరు విడుదల అనేది లేకుండా పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది.. ఆఫీసర్లకు ఈ విషయం తెలిసిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి..

**యదేచ్ఛగా కబ్జా..**

వ్యవసాయ భూముల నుంచి వెళ్లిన ఎస్సారెస్పీ పిల్ల కాలువలకు నిధులు రైతుల ఎకౌంట్లోకి విడుదల చేసినప్పటికీ కొందరు యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారు.. కాకరవాయి, సోలిపురం తదితర ప్రాంతాలలో భూముల రేటు పెరగడంతో కాలువలు ధ్వంసం చేసి చదును చేస్తున్నారు.. ఏనెకుంట తండా, కాకరవాయి చౌడమ్మ దేవాలయం ప్రక్కనుంచి ఎస్సారెస్పీ కాలువ విస్తరించి ఉండగా ప్రస్తుతం కొన్నిచోట్ల కనుమరుగయ్యింది.

కాకరవాయి,ముజాహిద్ పురం ఎస్సారెస్పీ బాధ్యతలు మరిపెడ ఇరిగేషన్ అధికారులకు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం రెవిన్యూ పరిధిలోని ఎస్సారెస్పీ కాలవల బాధ్యతలు వరంగల్ ఇరిగేషన్ అధికారులకు అప్పగించినప్పటికీ వారు పూర్తిస్థాయిలో కాలువలను పూర్తి చేయకపోవడం, ఇటు ఖమ్మం ఇరిగేషన్ అధికారులతో వారి సమన్వయ లోపమే కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..అందువల్లనే ఈ ప్రాంత ప్రజల పంట పొలాలకు నీరు అందట్లేదనే అపవాదు వరంగల్ ఇరిగేషన్ అధికారులపై వినిపిస్తుంది..

**ప్రభుత్వానికి ప్రపోజల్ పెట్టాం త్వరలోనే పూర్తి చేస్తాం..మరిపెడ ఇరిగేషన్ డి ఈ సంజీవ్.**

కొందరు రైతులకు నిధులు విడుదల కాకపోవడమే ఎస్సారెస్పీ కాల్వపనులు నిలచిపోయాయి.. ప్రభుత్వానికి ప్రపోజల్ పెట్టాం త్వరలోనే కాల్వ పనులు పూర్తి చేస్తాం.. కాలువలు తీసినంత మేరకు నిధులు విడుదలయ్యాయి..

ఎస్సారెస్పీ కాలవలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం..ముఖ్యంగా కాలవలను పూడ్చివేస్తే తిరుమలాయపాలెం మండలం ఇరిగేషన్ శాఖ సిబ్బంది తనిఖీ చేయించి చర్యలు తీసుకుంటాం.

# జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై చర్యలు.. సభలో చర్చించాకా.. ముందా?

- మొదటి పేజి తరువాయి

అని న్యాయస్థానం అడిగింది. విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. జస్టిస్ ఘోష్ సమర్పించిన నివేదికను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం సుదీర్ఘ విచారణ చేపట్టింది. హరీశ్‌రావు, కేసీఆర్‌ల తరఫున సీనియర్ న్యాయవాదులు ఆర్యమ సుందరం, దామా శేషాద్రినాయుడు, కమిషన్ తరఫున ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

ఏకపక్ష నిర్ణయం అనడం అవాస్తవం: కేసీఆర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు కాళేశ్వరంపై అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కమిషన్ పేర్కొనడం అవాస్తవం. మంత్రిమండలి తీర్మానం, ఇంజినీర్ల కమిటీ నివేదికల ప్రకారమే నిర్ణయాలున్నా ఏకపక్షంగా సీఎం ఒక్కరే అన్నింటినీ ఖరారు చేశారని కమిషన్ ఆరోపించింది. రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన వ్యక్తిపై నిందలు మోపింది. రామనాథన్ అయ్యర్ నిఘంటువులో జ్యుడిషియల్ కమిషన్‌కు నిర్వచనం స్పష్టంగా ఉంది. విచారణ చేపట్టి వాస్తవాలను గుర్తించడం వరకే దాని పని. మొత్తం 119 మంది సాక్షులను విచారించిన కమిషన్ వారిచ్చిన వాంగ్మూలాలనుగానీ, వారిని ప్రశ్నించే అవకాశంగానీ పిటిషనర్‌కు ఇవ్వలేదు. ఆయన రాజకీయ ప్రతిష్ఠ దెబ్బతింటుంది. రక్షణ కల్పించాలి. నివేదికపై చర్యలు చేపట్టకుండా ఉత్తర్వులు జారీ చేయండి.

సాక్షిగా పిలిచి నిందలు మోపారు.. హరీశ్‌రావు న్యాయవాది ఆర్యమ సుందరం కమిషన్.. నివేదికలో పిటిషనర్లను బాధ్యులుగా పేర్కొంది. ఇదే నివేదికను పలు వెబ్‌సైట్‌లలో ఉంచి ముఖ్యమంత్రి, మంత్రులు మీడియా సమావేశం పెట్టి పిటిషనర్లను నిందితులుగా పేర్కొంటూ ఆరోపణలు చేశారు. పిటిషనర్లపై నింద మోపినప్పుడు సెక్షన్ 8(బి) కింద నోటీసు ఇవ్వాలి. సాక్షిని ప్రశ్నించే అవకాశం ఇవ్వాలి. ఇవేవీ లేకుండా ఏకపక్షంగా సాక్షిగా పిలిచి నిందలు మోపడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం. ఎల్.కె.ఆడ్వాణీ, కిరణ్‌బేడీ కేసుల్లో సాక్షులను ప్రశ్నించే అవకాశం ఇవ్వకుండా ఇచ్చిన నివేదిక చెల్లదని సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. పరిపాలనా అనుమతుల్లో సంబంధిత శాఖ కార్యదర్శి, నీటిపారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి సంతకాలున్నాయి. ముందస్తుగా తీసుకున్న నిర్ణయాలతో కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నివేదికను రద్దు చేయండి.

**పిటిషనర్లు ఇద్దరూ శాసన సభ్యులే... అసెంబ్లీలో అన్నీ వెల్లడించొచ్చు: ఏజీ**

జస్టిస్ ఘోష్ నివేదిక సమర్పించిన తరువాత ప్రభుత్వం ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రధాన అంశాలతో 60 పేజీల సంక్షిప్త నివేదికను రూపొందించింది. దీనిపై మంత్రి మండలిలో చర్చించగా అసెంబ్లీలో పెట్టాలని తీర్మానించింది. కేసీఆర్, హరీశ్‌రావులు ఇద్దరూ శాసనసభలో సభ్యులే. వారు చర్చలో పాల్గొని అన్నీ వెల్లడించవచ్చు. ఇప్పటికిప్పుడు జరిగే నష్టం ఏమీలేదు. కిరణ్‌బేడీ కేసు ఇక్కడ వర్తించదు. నాడు కిరణ్‌బేడీని ముందుగానే విచారించి తరువాత సాక్షులను విచారించడంతో అభ్యంతరం వ్యక్తమైంది. ఇక్కడ చివర విచారించింది పిటిషనర్లనే. అందువల్ల 8(బి)కింద నోటీసు అవసరంలేదు.

# మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

# రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

- మొదటి పేజి తరువాయి

తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలోని అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు.ఈ స్థలంలో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతో పాటు, 300 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన హోటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది.జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలను చేపట్టారు.భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

# : టూవీలర్లకు టోల్ ఫీజు లేదు.. ఆ వార్తలు నమ్మొద్దు: కేంద్రం క్లారిటీ

జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ద్విచక్ర వాహనాలకు (టూవీలర్లకు) టోల్ ఫీజు వసూలు చేయబోరని కేంద్ర ప్రభుత్వం గురువారం స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో కొంతకాలంగా దీనిపై జరుగుతున్న ప్రచారాన్ని నకిలీ వార్తగా కొట్టిపారేసింది. టూవీలర్ల నుంచి కూడా టోల్ రుసుము వసూలు చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయించిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పింది.

ఈ విషయంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ద్విచక్ర వాహనాల నుంచి ఎలాంటి యూజర్ ఫీజు వసూలు చేయడం లేదు. ఈ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు" అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ రహదారుల ఫీజు (నిర్ణయం, సేకరణ) నిబంధనలు-2008 ప్రకారమే టోల్ వసూళ్లు జరుగుతున్నాయని, ఈ నిబంధనలను మార్చే ప్రతిపాదన ఏదీ లేదని వెల్లడించింది.ప్రస్తుత నిబంధనల ప్రకారం, నాలుగు లేదా అంతకంటే ఎక్కువ చక్రాలు ఉన్న వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వర్తిస్తుంది. కారు, జీపు, వ్యాన్, తేలికపాటి వాణిజ్య వాహనం, బస్సు, ట్రక్కు, భారీ నిర్మాణ యంత్రాలు, మల్టీ యాక్సిల్ వాహనాల వంటివి ఈ జాబితాలో ఉన్నాయి.



**రికార్డు స్థాయిలో ఫాస్టాగ్ పాసుల అమ్మకాలు**

ఇదే సమయంలో ఎన్‌హెచ్‌ఏఐ కేవలం నాలుగు రోజుల్లోనే 5 లక్షలకు పైగా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక టోల్ పాసులను విక్రయించినట్లు తెలిపింది. ఈ అమ్మకాల ద్వారా రూ. 150 కోట్ల ఆదాయం సమకూరినట్లు వెల్లడించింది. ప్రైవేట్ వాహనాల కోసం ఉద్దేశించిన ఈ వార్షిక పాసు ధరను రూ. 3,000గా నిర్ణయించారు. ఈ పాసు కొనుగోలు చేసిన తేదీ నుంచి ఏడాది పాటు లేదా 200 టోల్ ప్రయాణాల వరకు చెల్లుబాటు అవుతుంది. వీటిలో ఏది ముందైతే అది వర్తిస్తుంది. వార్షిక పాసులను అత్యధికంగా కొనుగోలు చేసిన రాష్ట్రాల్లో తమిళనాడు మొదటి స్థానంలో ఉండగా, కర్ణాటక, హర్యానా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇక ఈ పాసుల ద్వారా అత్యధిక లావాదేవీలు జరిపిన రాష్ట్రాల జాబితాలో తమిళనాడు, కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉన్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ తన ప్రకటనలో పేర్కొంది.

# : ఢిల్లీ సీఎంపై దాడి కేసు: శివుడి ఆజ్ఞ మేరకే చేశానంటున్న నిందితుడు

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి కేసులో నిందితుడు చెబుతున్న మాటలు పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. వీధికుక్కల కోసం తాను సీఎంపై దాడి చేశానని, అలా చేయమని తనకు శివుడే చెప్పాడని నిందితుడు రాజేశ్ సకారియా వెల్లడించాడు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో 8 వారాల్లో వీధికుక్కలను తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన జంతు ప్రేమికుడైన రాజేశ్ సకారియాకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. దీంతో అతడు టికెట్ లేకుండానే రైలెక్కి గుజరాత్ నుంచి హుటాహుటిన ఢిల్లీకి చేరుకున్నాడు. నిన్న షాలిమార్ బాగ్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి, వీధికుక్కలను తరలించవద్దని కోరుతూ ఆమెకు ఒక వినతిపత్రం సమర్పించాడు.ఆమె నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఆగ్రహానికి గురైన సకారియా, ముఖ్యమంత్రితో వాగ్వాదానికి దిగాడు. ఆవేశంలో ఆమె చెంపపై కొట్టి, దుర్భాషలాడాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.పోలీసుల విచారణలో సకారియా వింతైన విషయాలు వెల్లడించాడు. తాను శివుని భక్తుడినని, వీధికుక్కల సమస్యపై ఢిల్లీ వెళ్లి సీఎం సహాయం కోరమని సాక్షాత్తూ శివుడే తనకు చెప్పాడని పేర్కొన్నాడు. అయితే, సకారియా చెబుతున్న ఈ దైవప్రేరణ సిద్ధాంతాన్ని ఢిల్లీ మంత్రి కపిల్ మిశ్రా కొట్టిపారేశారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని, నిందితుడు ఒక ప్రొఫెషనల్ నేరస్తుడని ఆరోపించారు. సకారియాపై గతంలో మద్యం అక్రమ రవాణా సహా అనేక కేసులు ఉన్నాయని, కొన్నింటిలో నిర్దోషిగా బయటపడినా, మరికొన్ని కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ దాడిలో సీఎంకు తీవ్ర గాయాలయ్యాయని, ఆమె కోలుకోవడానికి సమయం పడుతుందని మంత్రి వెల్లడించారు.

# కుట్రలకు పాల్పడే వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు

- మొదటి పేజి తరువాయి

నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీవీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు" అని కవిత తెలిపారు.

## బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుంది

- మొదటి పేజి తరువాయి

కానీ ముందు రాజోలి గురించి ఎందుకు ఆలోచించలేదన్నారు డీఎల్.రిజర్వాయర్లలో నీళ్లు పెడితే సరిపోదు ఆయకట్టు అభివృద్ధి చెందాలని... రిజర్వాయర్లు నిండితే మీ ప్రాంతంలో చెరువులకు నీటిని నింపుతామని జీవో ఇవ్వాలన్నారు డీఎల్.

**ప్యారసెటమాల్ కరువు:**

రియల్ టైం గవర్నెన్స్ అంటే ఇంటి దగ్గర బల్బు పోతే అది పోయిందని చెప్పడం అని ఒక ఐఏఎస్ అధికారి అంటున్నారన్నారని ఎద్దేవా చేశారు. గిరిజన ప్రాంతాల్లో పారాసిటమల్ మాత్ర లేక చనిపోయిన పరిస్థితి వుందని... పారాసిటమాల్ మాత్ర ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ విషయం పై ప్రభుత్వానికి లేఖ రాశానని... మెయిల్ చేసినా కూడా స్పందన లేదని అన్నారు డీఎల్.ఆరోగ్యశాఖ మంత్రి గిరిజన ప్రాంతాల్లో తొంగి చూసిన పరిస్థితి కూడా లేదని అన్నారు డీఎల్.

**ఒక్క కొత్త పించన్ అయినా ఇచ్చారా:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని అన్నారు డీఎల్.44 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యపై ధర్నా చేద్దామనుకున్నానని... సీఎం చంద్రబాబు నాయుడు ఒక ఊరిలో పెన్షన్ ఇవ్వడానికి వచ్చి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు డీఎల్. అసలైన వికలాంగుల పెన్షన్లు తీసేసి అనర్హుల పెన్షన్లు కొనసాగిస్తున్నారని... పెన్షన్లు కొనసాగించేందుకు బ్రోకర్లు కూడా ఉన్నారని మండిపడ్డారు డీఎల్.ఓట్లు వేసిన పాపానికి ప్రజలు రోజు ఎందుకు ఏడవాలని ఆయన ప్రశ్నించారు.

# సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు...

కానున్నాయి. వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని, శుక్రవారం నుంచి కార్మికులందరూ విధులకు హాజరవుతారని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని, ముఖ్యమంత్రికి వారు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. తాజా ఒప్పందంతో టాలీవుడ్‌లో మళ్లీ సినిమా చిత్రీకరణలు ఊపందుకోనున్నాయి.

## ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కే ఓటు వేసాం

- మొదటి పేజి తరువాయి

బీజేపీ నాయకులు తమను సంప్రదించి మద్దతు కోరారని, దీనికి తమ పార్టీ సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, తమ పార్టీ ఆవిర్భావమే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా జరిగిందని గుర్తుచేశారు. గతంలో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఎన్నికల్లోనే కాకుండా, పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక కీలక బిల్లులకు కూడా వైసీపీ మద్దతు తెలిపిందని వివరించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, అనవసరమైన 'నంబర్ గేమ్' ఉండకూడదనే ఉద్దేశంతోనే ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.గతంలో రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీకి, ఆ తర్వాత ద్రౌపది ముర్ముకు కూడా మద్దతు ఇచ్చిన విషయాన్ని బొత్స గుర్తుచేశారు. అంతేకాకుండా, 2019లో ఆర్టికల్ 370 రద్దు, రైతు చట్టాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదన వంటి అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచామని తెలిపారు.

# అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై సీఎం చంద్రబాబు ఆగ్రహం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస వివాదాలపై వివరణ కోరిన సీఎం, ఆయన తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు.

అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వేధింపులకు గురిచేస్తున్నారంటూ కొందరు అధ్యాపకులు ఇటీవల ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదు చేశారు. దానికి తోడు ఇటీవలి వివాదం (ఎన్టీఆర్ పై వ్యాఖ్యలు)పైనా తీవ్రంగా స్పందించిన చంద్రబాబు, తక్షణమే వివరణ ఇవ్వాలంటూ ఎమ్మెల్యేను ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఒకసారి సీఎంను కలిసిన దగ్గుపాటి, గురువారం మరోసారి ముఖ్యమంత్రిని కలిసి తన వాదన వినిపించారు. అయితే, ఆయన వివరణతో సంతృప్తి చెందని సీఎం, ప్రజల సమస్యలు పరిష్కరించాలే తప్ప, వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని స్పష్టం చేశారు. తన దృష్టికి ఇప్పటికే చాలా ఫిర్యాదులు వచ్చాయని, ఇదే తీరు కొనసాగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో..

# రూ.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**120 మంది లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీని గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ హాజరై.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఇతర నేతలతో కలిసి.. వివిధ నియోజకవర్గాల చెందిన 120 మందికి రూ.43 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని మాట్లాడుతూ.. ఎంపీ గారు ప్రత్యేక శ్రద్ధ చూపి వేగంగా చెక్కులు మంజూరు చేయించి ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారంతా.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ రఘునాధపాలెం మండలాధ్యక్షులు భూక్య బాలాజీ, కార్పొరేటర్ మిక్కిలినేని నరేంద్ర, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు ఇమ్మడి



తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మల్లెల నాగేశ్వరరావు, కన్నెబోయిన సీతారామయ్య, షేక్.మజీద్, గౌస్, ఉమర్, కాంపాటి వెంకన్న, మేడ వెంకట్రావు, ఏనుగు మహేష్, ఎయిర్టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గంలోనే మొట్టమొదట ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన ఎమ్మెల్యే.









**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాలగూడ%శీ% గ్రామంలో జూకంటి మనోహర లింగస్వామి వీరి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ%శీ% కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని గృహప్రవేశం ప్రారంభించినారు. కుటుంబ సభ్యులకూ నూతన పట్టు వస్త్రాలు బహుకరించినారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన సమయంలోనే పూర్తిగా ఇల్లు నిర్మించుకోవాలని . గృహప్రవేశం చేసే విధంగా లబ్ధిదారులు ఉండాలని మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో నా తాళ్ల గూడెం గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఉల్లిపే మల్లేశం మాజీ ఎంపీటీసీ భాస్కర్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు గ్రామంలోని మహిళామణులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఢిల్లీ:** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ షెట్కర్ లతో కలిసి.. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ( పీఎంకే ఎస్ వై ) కింద అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల, సంరక్షణ చర్యలు చేపట్టాలని, స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

## ఎరువుల కొరత ఉండదు

## చేగుంట వ్యవసాయ అధికారులు

**ఆగష్టు 21 (సీ కే న్యూస్) చేగుంట:** వర్ష కాలం వ్యవసాయం పనులు మొదలై ఆగస్టు మాసం అవసరం ఉన్న యూరియా ఈ మేరకు ఎరువుల సరఫరా చేయడం జరిగింది, ఎలాంటి ఎరువుల కొరత లేదు, సెప్టెంబర్ మాసములో కొనుగోలు చెయ్యవలసిన యూరియా రైతులు ఇపుడే కొనుగోలు చేయడం వల్ల ఎరువుల దుకాణాల వద్ద రద్దీ ఏర్పడుతుంది.

జిల్లాలో రాబోవు సెప్టెంబర్ నెలలో సుమారుగా 1000 నుండి 1500 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులోకి రానున్నది. కావున రైతులు ఆందోళన చెందవద్దు.

సెప్టెంబర్ మాసానికి సరిపడా 4000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కూడా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు హామీ ఇచ్చిన నేపథ్యంలో రైతులు చిరుపొట్ట దశలో వేసే ఎరువులు సెప్టెంబర్ లోనే కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి. చేశారు

రైతులు అవసరం మేరకు తగిన సమయంలో తగిన మోతాదులో మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని కృత్రిమ కొరత ఉందని వదంతులు నమ్మవద్దని మనవి. అందరి రైతుల అవసరానికి తగ్గట్టుగా, వ్యవసాయ శాఖ దశల వారీగా ఎరువులు అందుబాటులో తప్పకుండా ఉంచుతోందని సమస్త రైతులకు తెలియచేయనైనది.

ఇట్లు,
చేగుంట మండల్ వ్యవసాయ అధికారి.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి.....



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/తిరుమలాయపాలెం, ఆగస్టు – 21:** పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రెయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు.

రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.

రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు.

అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు.

భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి - మంత్రి సీతక్క విజ్ఞప్తి




**సి కె న్యూస్ ప్రతినిధి:** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ
తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని అన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా కేంద్రం కేటాయించిన రూ.368.7 కోట్లలో ఇప్పటివరకు రూ.129.64 కోట్లు (35%) వినియోగించామని, మిగిలిన నిధులను నవంబర్ లోపు పూర్తిగా ఖర్చు చేస్తామని తెలిపారు. దక్కన్ పీఠభూమి నేలల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఈ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు.

మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి మంత్రుల "చింతన్ శివిర్" జరుగనుందని, అందులో తెలంగాణ అవసరాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను ఆ వేదికపై ప్రదర్శించాలని సూచించారు.

అలాగే గ్రామీణ మహిళల ఆర్థిక బలోపేతం కోసం కేంద్రం నుంచి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందనకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

## మండల కేంద్రంలో నూతనంగా సంజయ్ బెంగళూరు బేకరీ ప్రారంభం.

**ముఖ్య అతిధులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**



**సికె న్యూస్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర నూతనంగా సంజయ్ బెంగళూరు బేకరీ హెూల్ సేల్ రిటైల్ షాపు ప్రారంభం జరిగింది ముఖ్యఅతిథిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంజయ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతూ అన్ని రకాల సీట్లు ఫంక్షన్లకు బర్డే కేకులు, శుభకార్యములకు కేకులు, హెూల్సేల్ రేటుకు లభిస్తాయని కస్టమర్లు సంప్రదించగలరని మాట్లాడినారు.

## ఉచితంగా గిరిజనులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ...!!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 21,** ఈ నెల 30 వరకు గడువు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం గిరిజన విద్యార్థులకు మంచి శుభవార్త ప్రకటించింది. విద్యలో వెనుకబడ్డ ఆదివాసి విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని నిర్ణయించినట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి తెలియజేశారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్. కె.జాన్ మిల్టన్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. డిగ్రీ కోర్సు గిరిజన విద్యార్థులకు భారం కాకూడదని కేవలం రూ 500 నామమాత్రపు ఫీజు తోనే అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి కావలసినటువంటి అర్హతలు%ఔ% రెగ్యులర్ ఇంటర్మీడియట్ మరియు ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు ,పాలిటెక్నిక్, ఐ.టి.ఐ మరియు రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు పాసైన విద్యార్థులు ఈ డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి అర్హులు.ఫీజులు ఆన్లైన్ ద్వారా %ఙఙ.ఎత్ఖుశీబశీఅశ్రీఱఅవ.ఱఅ% చెల్లించవలెనని వివరాలకు, 6301775925, 9949581467 , 7382929639 సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు డిగ్రీ కళాశాల లోని అధ్యయన కేంద్రం ని సంప్రదించాలని , తెలియజేసారు, ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి చివరి తేదీ ది 30.08.2025. తెలియజేశారు.

# యువత నైపుణ్యాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తున్న ఏటీసీ.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / బూర్గంపాడు ప్రతినిధి,( సాయి కౌశిక్)ఆగస్టు 21,** బూర్గంపాడు మండలంలోని ఐటీఐ కృష్ణసాగర్ వద్ద ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధునిక పరికరాలు, శిక్షణా ల్యాబొరేటరీలు, వర్క్ షాప్ విభాగాలు మరియు తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పొందుతున్న శిక్షణ, సదుపాయాలపై స్పందనలు అడిగి తెలుసుకుని, మరింత కృషి చేసి మంచి అవకాశాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు నేర్చుకుంటున్న పాఠ్యాంశాలు, ప్రాక్టికల్ శిక్షణ పద్ధతులు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రశ్నలు అడిగి వారిని ప్రోత్సహించారు.
కలెక్టర్ మాట్లాడుతూ %-% ఏటీసీ వంటి ఆధునిక శిక్షణా కేంద్రాలు యువతలో నైపుణ్యాలు పెంపొందించి భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను విస్తరించడానికి ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. తరగతి గదుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, స్మార్ట్ బోర్డులు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్స్ ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగాలి అని పిలుపునిచ్చారు.
ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి మరియు ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏటీసీ వంటి శిక్షణా కేంద్రాలు ఈ దిశగా మైలురాయిగా నిలుస్తాయని ఆయన అన్నారు.
ఈ కేంద్రంలో మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్డ్ సి ఎన్ సీ మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ఒక్కో కోర్సుకు 20 నుండి 40 సీట్ల వరకు, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు వ్యవధి కల్పించబడిందని తెలిపారు. కనీస అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత అయివుండాలని తెలిపారు.
ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో నూతనంగా సంజయ్ బెంగళూరు బేకరీ ప్రారంభం.

● ముఖ్య అతిధులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర నూతనంగా సంజయ్ బెంగళూరు బేకరీ హోల్ సేల్ రిటైల్ షాపు ప్రారంభం జరిగింది ముఖ్యఅతిథిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంజయ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతూ అన్ని రకాల సీట్లు ఫంక్షన్లకు బర్త్డే కేకులు, శుభకార్యములకు కేకులు, హోల్సేల్ రేటుకు లభిస్తాయని కస్టమర్లు సంప్రదించగలరని మాట్లాడినారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**ఆగష్టు 21 (సీ కే న్యూస్) చేగుంట:** కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఉషయ్య రాజిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు
అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో గురువారం రోజున %వీ+చీ=జు+టా% నిధులు 8 లక్షల రూపాయలతో మంజూరైన నూతన అంగనవాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా చిట్టాపూర్ గ్రామానికి అంగన్వాడి భవనం మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ భవనం మంజూరు చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి, చిట్టాపూర్ వాస్తవ్యులు సోలిపేట ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు..
ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షులు రెడ్డి బాల నర్సు, ఉపాధ్యక్షులు, సిద్ధిని పెద్దరాజు,
మండల నాయకులు సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం ఇందిరమ్మ కమిటీ మెంబర్లు,, జంగి బిక్షపతి, సిద్ధిని రాజ మల్లయ్య, జంగి రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నగరం లక్ష్మి, గ్రామ పార్టీ నాయకులు దుబ్బాక భానుప్రసాద్, సిద్ధిని పెద్ద స్వామి,కమటం రమేష్, రేఖ%శీ% బిక్షపతి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి..

వైద్యులు మరియు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి లోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. , ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటు లో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.
ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు ప్రాంతాలలో అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ పర్యటన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,** అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక పంచాయితీ లో అశ్వాపురం తహశీల్దార్ మణిధర్ గురువారం గోదావరి వరదల కారణం గా పర్యటించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గ్రామస్థుల తో మాట్లాడుతూ ఎగువున కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి కి భారీగా వరదనీరు వస్తున్న క్రమంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, వరదనీరు పెరుగుతున్న క్రమంలో ప్రజలు వారి పశువులను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద ఉధృతి పెరిగే క్రమంలో ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిరావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో నెల్లిపాక ఆర్ ఐ లావణ్య, నెల్లిపాక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జి ప్లస్ త్రీ నిర్మాణాలు చోద్యం చూస్తున్న అధికారులు.

- ప్రజా ప్రభుత్వంలో పాలన ఉందా ?
- ప్రజా ప్రభుత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికారులు స్పందించరా ?




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 21,**కొత్తగూడెంలో ప్రజా ప్రభుత్వంలో పాలన ఉందా అన్న సందేహం కలుగుతుంది. అనుమతులు లేకుండా బహులాంతస్తుల నిర్మాణాలు చోద్యం చూస్తున్న అధికారులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు చోద్యం చూస్తున్న అధికారులు ప్రభుత్వ స్థలం లో ఇటుక బట్టీల నిర్వహణ చోద్యం చూస్తున్న అధికారులు రెస్టారెంట్ల పై పర్యవేక్షణ లేక భోజన ప్రియులు ఇబ్బందులు చోద్యం చూస్తున్న అధికారులు. నేషనల్ హైవే రోడ్లపైనే సంత నిర్వాహణ చోద్యం చూస్తున్న అధికారులు రోడ్లమీదనే చిరు వ్యాపారాలు వాహనదారులకు ఇబ్బందులు చోద్యం చూస్తున్న అధికారులు. వివరాల్లోకి వెళితే అభివృద్ధి పేరుతో బహుళ అంతస్తులు చుంచుపల్లి మండలం లక్ష్మీదేవి పల్లి మండలం ములకలపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి మండలాలలో టీ ప్లస్ త్రీ టు నిర్మిస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు లేవని తెలియజేస్తున్న ఆనాటి మున్సిపల్ అధికారులు నేటి కార్పొరేషన్ అధికారులు ఆయన ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకోవట్లేదు. రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో రెండుసార్లు కుళ్ళిపోయిన బిర్యాని రావడం వారు అధికారులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు సంఘటన జరిగిన తర్వాత తీరిగ్గా ఫుడ్ ఇన్స్పెక్టర్ రావడం బిరియాని ప్రియులు ఇబ్బందులు పడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు. చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ నేషనల్ హైవే రోడ్డు పక్కన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నాలుగు సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టారు ప్రభుత్వ స్థలమని అధికారులకు తెలిసిన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు. చంద్రగొండ మండలంలో కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలంలోనే ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న పలుసార్లు దినపత్రికలు ప్రచురించినప్పటికీ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరుచుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు. ములకలపల్లి మండలం మెయిన్ రోడ్డు లో జి ప్లస్ త్రీ నిర్మాణం జరుగుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు. లక్ష్మీదేవి పల్లి మెయిన్ రోడ్డు పై చాతకొండ వెళ్లే దారిలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణలు జరుగుతున్న నోటీస్ ఇచ్చాము అంటూ నిర్మాణా దారులకు సహకరిస్తు చోద్యం చూస్తున్న అధికారులు. చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో రామ్ నగర్ బ్రిలియంట్ స్కూల్ పక్కన బహులాంతస్తులు జి ప్లస్ త్రీ నిర్మాణం జరుగుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు విద్యానగర్ గ్రామ పంచాయతీ ఎదురుగా జి ప్లస్ త్రీ జి ప్లస్ టు నిర్మాణాలు ఎన్ .కె నగర్ లో జి ప్లస్ త్రీ జరుగుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు. ఏది అడిగినా ఎవరడిగినా ఒకటే మాట నోటీసులు ఇచ్చాం అంటూ కాలయాపన చేస్తూ నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా సహకరిస్తున్న అధికారులు. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అధికారుల అండదండల తో జి ప్లస్ త్రీ జి ప్లస్ టు నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు. ఇన్ని జరుగుతున్నా ఒక్క అధికారి కూడా పర్యవేక్షించకపోవడం చర్యలు చేపట్టకపోవడం చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో పాలన ఉందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో పరిపాలన కొనసాగుతుంది అనే విధంగా అధికారులు అక్రమ నిర్మాణాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారి పై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుతున్న ప్రజలు. చంద్రుగొండ మండలంలో ప్రభుత్వ స్థలంలోనే ఏకంగా ఇటుక బట్టీలు కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్న అధికారులు . పలుసార్లు దినపత్రికలు ప్రచురించినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీర పరుచుకోవాలని కోరుతున్న ప్రజలు.

## సెప్టెంబర్ మొదటి వారంలో కేటీఆర్ భద్రాచలం పర్యటన జయప్రదం చేయండి.

- భద్రాచలంలో ఏ ఎన్నిక వచ్చిన గులాబీ జెండా ఎగరాలి.
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలి.
- బిఆర్ఎస్ భద్రాచలం మండల విస్తృత స్థాయి సమావేశం లో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 21,**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ పర్యటన భద్రాచలంలో సెప్టెంబర్ మొదటి వారంలో ఉంటుందని కేటీఆర్ పర్యటన సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక హరిత హోటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం లో ఏ ఎన్నిక జరిగిన గులాబీ జెండా ఎగరాలని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు, కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు..
ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాంద్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు, మండల పార్టీ అనుబంధ రంగాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు విద్యార్థి యువజన ఆటోయూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు..




## ఘనంగా పద్మశాలి కులదైవం మద్దేలమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పద్మశాలి కులదైవం మద్దెలమ్మ బోనాలు వేడుకలు అంగరంగ వైభవంగా పద్మశాలి కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొని ఘనంగా నిర్వహించినారు. మద్దెలమ్మ తల్లికి మహిళా మణులు కలసి డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించి మద్దేలమ్మ తల్లి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పద్మశాలి కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలి కుల దైవం మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తామని మాట్లాడినారు .

## శాంతి కమిటీ అవగాహన సమావేశం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై యుగంధర్ సార్ సమక్షంలో శాంతి కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగింది . ఈ సమావేశానికి అన్నీ వర్గాల కమ్యూనిటీ పెద్దలు హాజరయ్యారని గణేష్ పండుగ వేడుకల యొక్క శాంతి సామరస్యాన్ని మరియు సున్నితమైన ప్రవర్తనను గురించి అన్ని వర్గాల కమ్యూనిటీ పెద్దలతో చర్చించడం జరిగిందని పెద్దలను పోలీసులతో సహకరించాలని మీడియా ద్వారా కోరినారు. ఈ సమావేశానికి వచ్చిన పెద్దలకుప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## చేతన మీసేవ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఆగస్ట్ 21,**
ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఏ.వి. రావుకు చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. పండిట్ ఏ.వి. రావు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న రంజిత్ నాయక్, అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకుడు బొల్లినేని ధర్మారావుల చేతుల మీదుగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లాసిక్ షరీఫ్, ధర్మారావు మాట్లాడుతూ.. హిందీ పండిట్ ఏ.వి. రావు గతంలో పట్టణంలో ఉచితంగా హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, సిబ్బంది విజయ్, ప్రేమ్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటు లో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,**
భద్రాచలం మండలం గోదావరి పరివాహక ప్రాంతాలను గురువారం భద్రాచలం తాసిల్దార్ సందర్శించి, గోదావరి ఉగ్రరూపం దాల్చుతున్న క్రమంలో ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అధికారులకు సహకరించి వారి సూచనలు సలహాలు పాటించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన అత్యవసర సేవలను వినియోగించు కోవాలని, ఎగువ కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతి పై ఎప్పటికప్పుడు అప్రమత్తమై అన్ని శాఖల అధికార యంత్రాంగం ప్రజలకై పనిచేస్తుందని, ప్రజలు అధైర్యపడవద్దని, కాలువలు, వాగులు లాంటివి దాటవద్దని, బ్రిడ్జిలపై ప్రజలు ఇష్టానుసారం సెల్ఫీలు దిగవద్దని, దగ్గరగా వీడియోలను తీసే ప్రయత్నం చేయవద్దని, వీటి ద్వారా ఒక్కోసారి ప్రమాదాలు జరుగుతుంటాయని, వీటికి దూరంగా ఉండాలని ప్రజలు గమనించ గలరని, మండల ప్రజల అవసర నిమిత్తం మేము మా సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తామని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలియచేశారు

## అరూరు డెవలప్మెంట్ కమిటీ అఖిలపక్ష పార్టీ నాయకులతో మీటింగ్ ఏర్పాటు.

- గ్రామాభివృద్ధి ని అడ్డుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలి.
- అరూరు గ్రామం డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ సి.యన్. రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామం పంచాయతీ దగ్గర.
సిఎన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. ఆరూర్ ఎస్సీ కాలనీ నుంచి నూతనంగా నిర్మించబడిన కట్ట మైసమ్మ తల్లి గుడి కి కరెంటు స్తంభాలు కరెంటుకు సహకరించిన ఏ ఈ గారిపై ప్రభుత్వ అధికారులపై కంప్లైంట్ చేసినందుకు వారు కరెంటు కట్ చేయడం జరిగింది . ఈ కంప్లైంట్ చేసిన వ్యక్తి కొడతల కరుణాకర్ ఈ విషయంపై ఈరోజు ఆరూరు డెవలప్మెంట్ కమిటీ అఖిలపక్ష పార్టీ నాయకులతో అరూరు కొత్త గ్రామపంచాయతీ దగ్గర మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని.
ఎస్సీ కాలనీకి కరెంటు రావడం వల్ల కట్టమైసమ్మ గుడికి కరెంటు రావడం వల్ల కంప్లైంట్ చేసిన కొడతల కరుణాకర్ ఎలాంటి నష్టం జరుగుతుందో వారిని పిలిపించి అడుగుదామని మీటింగ్ ఏర్పాటు చేస్తే మీటింగుకు రాలేదు ఇది ఎంతవరకు సమంజసం అని. కాబట్టి కట్టమైసమ్మ గుడికి ఈ విషయంపై అరూరు డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో.
ఆలోచించి అభివృద్ధి విషయంలో అడ్డు వచ్చినా ఎవరినైనా ఎంత పెద్దవారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాట్లాడటం జరిగింది.
ఇట్టి విషయంపై కంప్లీట్ చేసిన కొడతల కరుణాకర్ పై తగిన చర్యలు తీసుకొని ఎస్సీ కాలనీకి కరెంటు వచ్చే విధంగా గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు పెద్దలు అందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకొని కరెంటు వచ్చే విధంగా గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు సహకరించాలని మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో అరూరు గ్రామం డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ సీఎం రెడ్డి. అఖిలపక్ష పార్టీ నాయకులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# దళితుల భూములపై కన్నేసిన బడా బాబులు





- మాకు న్యాయం చేయండి. దళితుడి ఆవేదన
- అధికారులు దళితుడికి న్యాయం జరిగేలా చేస్తారా ?

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి,ఆగస్టు 21,**చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ సున్నం బట్టి ఏరియాకి చెందిన మద్దాల గోవర్ధన్ బాబు క్యాంపు లోని మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుంచుపల్లి మండలం, విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని తమ పూర్వీకుల భూమిపై జరుగుతున్న ఆక్రమణలపై ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. తమకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని కొందరు బినామీ వ్యక్తులు నకిలీ పత్రాలతో ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దీనిపై తాము న్యాయపోరాటం చేస్తున్నామని మద్దాల గోవర్ధన్ తెలిపారు మద్దాల గోవర్ధన్ తాతగారైన మద్దాల ఆనందం, తండ్రి లక్ష్మయ్య 1964లో సర్వే నెంబరు 17/1, 17/2 , 17/3లో ఉన్న 5.05 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అప్పటి నుండి ఈ భూమి వారి ఆధీనంలోనే ఉంది. అయితే, మద్దాల ఆనందం మరణానంతరం, ఈ భూమి వారి కుమారుడు మద్దాల రాములుకు వారసత్వంగా సంక్రమించింది.
ఈ భూమిని తమ వద్ద నుండి కొనుగోలు చేసినట్లుగా, ఎం.వి. చౌదరి బినామీగా ఉన్న ఈసం నాగమణి, భర్త భైరెడ్డి సత్యనారాయణ నకిలీ పత్రాలను సృష్టించి, భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై మద్దాల కుటుంబం అప్రమత్తమైంది. ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకుంటూ, తమ ఆస్తి హక్కులను కాపాడుకోవడానికి హైకోర్టులో కేసు దాఖలు చేశారు.
ఇదే సమయంలో, కొలిశెట్టి వెంకటనర్సయ్య, తండ్రి రామయ్య (లేట్) తమ వద్ద నుండి ఈ భూమిని కొనుగోలు చేసినట్లుగా మరోసారి నకిలీ పత్రాలు సృష్టించారు. అంతేకాకుండా, వెంకటనర్సయ్య తన కుమారుడు కొలిశెట్టి రమణరావుకు 1048 చదరపు గజాల భూమిని వీలునామా ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ భూమిని కొలిశెట్టి రమణరావు, .2018న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, కోయగూడెం గ్రామ పంచాయతీ, రావులపాడుకు సంబంధించిన వ్యక్తులకు విక్రయించినట్లుగా పత్రాలు సృష్టించారు. మద్దాల గోవర్ధన్ మాట్లాడుతూ మా తాత కష్టపడి సంపాదించుకున్న ఆస్తిని కొందరు దుండగులు నకిలీ పత్రాలతో ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మేము కోర్టుల చుట్టూ తిరుగుతున్నాము. మాకు న్యాయం జరగాలని కోరుకుంటున్నాము. అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని, నకిలీ పత్రాలను రద్దు చేసి, అసలు యజమానులైన మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాము అని తెలిపారు మరి వీరికి ఎటువంటి న్యాయం జరుగుతుంది ప్రభుత్వ అధికారులు వీరికి అండగా నిలుస్తారా దళితులకు న్యాయం జరుగుతుందా ఆసక్తిగా ఎదురు చూస్తున్న చుంచుపల్లి మండల వాసులు.

## శాంతి కమిటీ అవగాహన సమావేశం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై యుగంధర్ సార్ సమక్షంలో శాంతి కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగింది . ఈ సమావేశానికి అన్నీ వర్గాల కమ్యూనిటీ పెద్దలు హాజరయ్యారని గణేష్ పండుగ వేడుకల యొక్క శాంతి సామరస్యాన్ని మరియు సున్నితమైన ప్రవర్తనను గురించి అన్ని వర్గాల కమ్యూనిటీ పెద్దలతో చర్చించడం జరిగిందని పెద్దలను పోలీసులతో సహకరించాలని మీడియా ద్వారా కోరినారు.
ఈ సమావేశానికి వచ్చిన పెద్దలకుప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## వయోవృద్ధులకు చట్టాలు అండగా ఉన్నాయి



ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్) ఆగస్టు 21 ,**అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఇల్లందు లోని గోవింద్ సెంటర్ నందుగల పెన్షన్ భవన్ నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోన్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి కొడుకులు, కూతుర్లు, సంరక్షణ అందించకపోవడం వలన వయోవృద్ధులైన తల్లిదండ్రులు నిరాధారణకు గురవుతున్నారని, ఆస్తులు పంచుకుంటున్నారే గాని వారికి ప్రేమను, సంరక్షణను అందించలేకపోతున్నారని నిరాధారణకు గురైన వయోవృద్ధులు చట్టాలు రూపొందించబడ్డాయని, జిల్లా కలెక్టర్ , సబ్ కలెక్టర్ అర్జీ పెట్టుకున్నట్లయితే ఎంక్వైరీ నిర్వహించి అట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని, అంతేకాకుండా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని మండల న్యాయ సేవ అధికార సంస్థను గాని, ఆశ్రయించినట్లయితే ఎటువంటి రుసుం లేకుండా అన్యాయ సమహాయం పొందవచ్చుని తెలిపారు, సెక్షన్ 144 భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ ద్వారా మనోవర్తి పొందవచ్చు అని తెలిపినారు.. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దాసరి స్వామి దాసు, తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండపాలకు ముందస్తు అనుమతి అవసరం.




- డీజే మైక్ సిస్టం నిషేధం.
- వలిగొండ ఎస్సై యుగంధర్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై యుగంధర్ సార్ సమక్షంలో శాంతి కమిటీ సమావేశం నిర్ణయించడం జరిగింది . ఈ సమావేశానికి అన్నీ వర్గాల కమ్యూనిటీ పెద్దలు హాజరయ్యారని గణేష్ పండుగ వేడుకల యొక్క శాంతి సామరస్యాన్ని మరియు సున్నితమైన ప్రవర్తనను గురించి అన్ని వర్గాల కమ్యూనిటీ పెద్దలతో చర్చించడం జరిగిందని పెద్దలను పోలీసులతో సహకరించాలని మీడియా ద్వారా కోరినారు.
ఈ సమావేశానికి వచ్చిన పెద్దలకుప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## భద్రాద్రి జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్ట్ ఉపయోగపడాలి.

- సిపిఐ రాష్ట్ర 04వ మహాసభలో తీర్మానం ప్రవేశ పెట్టిన జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 21,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఉపయోగ పడేలా సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం జరగాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మేడ్చల్ జిల్లాలోని గాజులరామారం లో జరుగుతున్న సిపిఐ నాలుగవ మహాసభ రెండో రోజైన గురువారం సభా వేదిక నుంచి సీతారామ ప్రాజెక్టుపై ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ జిల్లా నీటి వనరు మళ్లింపులో ఇక్కడి రైతాంగానికి అన్యాయానికి గురిచేయడం సరికాదని, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సీతారమ ప్రాజెక్టు నీటిని మళ్లించి జిల్లాలను శస్యశ్యామలం చేయాలని, ఈ తీర్మానాన్ని రాష్ట్ర మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం ద్వారా జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతూ ఆయన తీర్మానం ప్రవేశపెట్టారు.

## పోచమ్మ దేవాలయనీ దర్శించుకున సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**ఆగస్ట్ 21 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ కసన్ పల్లి గ్రామంలోనీ పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, గ్రామంలో నూతనంగా నిర్మించిన పది లక్షల సిసి రోడ్ల పనులను, ఇందిరమ్మ ఇళ్ళను, పరిశీలించి, లబ్ధిదాలతో మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో సోలిపేట ప్రసాద్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సాముద్దీన్, గ్రామ అధ్యక్షులు నరసింహారెడ్డి, డాక్టర్ బాలరాజ్, మాజీ సర్పంచ్ స్వామి, నాగులు, వెంగల్ రావు, బాల్ రెడ్డి, పబ్బ శ్రీనివాస్, అంజా గౌడ్, నగేష్ గుప్తా, నదీమ్, తదితరులు పాల్గొన్నారు,

# "గో బ్యాక్ మార్వాడిస్ కాదు - రోహింగ్యా ముస్లింలను తరిమిద్దాం".

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



సి కె న్యూస్ ప్రతినిధి:దేశంలో ప్రాంతీయత, వర్గీయత, మతపరమైన విభజనలు పెంచే కుట్రలు కొత్తకొత్త రూపాల్లో బయటకు వస్తున్నాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కొంతమంది హిందూ వ్యతిరేకవాదులు "గో బ్యాక్ మార్వాడిస్" అంటూ కొత్త వివాదం రేపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అనాదిగా వేర్వేరు ప్రాంతాలకు చెందిన ప్రజలు, వేర్వేరు కులాలు, వర్గాలు, మతాలు ఒకే చోట కలిసి జీవించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయాన్ని కొనసాగిస్తోందని గుర్తుచేశారు. "మన దేశంలో మార్వాడులు, గుజరాతీలు, ఉత్తర భారతీయులు, దక్షిణ భారతీయులు అందరూ వివిధ రాష్ట్రాల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. వారిని వెనక్కి పంపమని చెప్పడం హిందూ సమాజంలోనే చీలికకు దారి తీసే కుట్ర" అని కోటేశ్వరరావు అన్నారు.

అయితే, హిందూ సమాజాన్ని మోసపెట్టే ప్రయత్నాలు చేయకుండా నిజమైన సమస్యను ఎదుర్కోవాలంటూ ఆయన పిలుపునిచ్చారు. "మన రాష్ట్రంలో, ముఖ్యంగా ఖమ్మం నగరంలో, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడి వచ్చిన రోహింగ్యా ముస్లింలు మగ్గం పని పేరుతో స్థిరపడ్డారు. వీరు కేవలం ఖమ్మంలోనే కాదు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సహా అనేక పట్టణాల్లో వ్యాపించి ఉంటున్నారు. దేశ భద్రతకు ముప్పుగా మారే ఈ అక్రమ వలసదారులను గుర్తించి తరిమికొట్టడం ప్రతి దేశభక్తుడి కర్తవ్యమని" ఆయన పిలుపునిచ్చారు.

**దేశ భద్రతకు ముప్పు – రోహింగ్యా ముస్లింలపై ఆరోపణలు**

నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, రోహింగ్యా ముస్లింలు కేవలం కార్మికుల్లా పనిచేస్తున్నారనుకోవడం పొరపాటని హెచ్చరించారు. "వీరిలో చాలామంది తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేయడానికి, దేశ భద్రతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు. మత్తు ద్రవ్యాల అక్రమ రవాణా, నకిలీ గుర్తింపు కార్డుల సృష్టి, అనధికారిక వలసల ఏర్పాటులో వీరి ప్రమేయం ఉందని గోప్య నివేదికలు చెబుతున్నాయి. వీరిని నిర్లక్ష్యం చేస్తే రేపు మన సమాజానికి పెద్ద సమస్యగా మారతారు" అని ఆయన అన్నారు.

**"హిందువుల్లో చీలిక కాదుగాని ఐక్యత అవసరం"**

మార్వాడీలపై ప్రస్తుతమున్న "గో బ్యాక్" నినాదం వెనుక వాస్తవానికి దేశ వ్యతిరేక శక్తుల దురుద్దేశం దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. "మన హిందూ సమాజం ఎప్పటినుంచో ఒకే కుటుంబంలా, భిన్న ప్రాంతాల ప్రజలతో కలసికట్టుగా జీవనం సాగించింది. హిందువుల్లో చీలిక తీసుకురావడం కాకుండా, మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని రక్షించుకోవడం ప్రాధాన్యం" అని ఆయన పిలుపునిచ్చారు.

**ఖమ్మంలో ప్రత్యేక దృష్టి అవసరం**

ఖమ్మం నగరంలో మగ్గం పనులు, చిన్నచిన్న వ్యాపారాల పేరుతో దాక్కున్న రోహింగ్యా ముస్లింలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. "ఈ అంశంపై పోలీసు విభాగం, ఇంటెలిజెన్స్ సంస్థలు తక్షణ చర్యలు ప్రారంభించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠిన వైఖరితో వ్యవహరించాలి. ఖమ్మం నుంచి రాష్ట్ర రాజధాని వరకు ప్రతి మూలలో దాగి ఉన్న అక్రమ వలసదారులను వెతికి పట్టుకొని తరిమికొట్టాలి" అని ఆయన అన్నారు.

## సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగామ వెళ్ళే దారిలో ఆటో అదుపు తప్పి ఘోర రోడ్డు ప్రమాదం..





సి కె న్యూస్ ప్రతినిధి:ప్రమాదానికి గురైన వారికి నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలింపు..

సిర్గాపూర్ మండలం కిషన్ తండా నుంచి పొలం పనికి వెళ్ళి వస్తుండగా ప్రమాదం జరిగింది..

ఒకరి పరిస్థితి విషమం..12 మందికి తీవ్ర గాయాలు..

# అంగన్వాడీ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఎన్.ఆర్.సి. సెంటర్ ల ఉపయోగంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి, టాయిలెట్, విద్యుత్ సరఫరా పనులు పూర్తి
- 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో హాజరు నమోదు
- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు–21:
పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, గురువారం మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో తీవ్రమైన పోషకాహార లోపం గల పిల్లలు ఎంత మంది ఉన్నారు, వారిలో హెల్త్ సపోర్ట్ అవసరం ఉన్న పిల్లల జాబితా సిద్ధం చేసి న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ మద్దతుతో బాగు చేయాలని అన్నారు. న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్ నందు పిల్లలతో పాటు సహాయార్థం ఒక మనిషి కూడా చోటు కల్పించి అవసరమైన ఆహారం ఇతర ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. పిల్లల ఎదుగుదల మానిటరింగ్ ను నిర్లక్ష్యం చేస్తే ఖమ్మం జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదని, ఇతర జిల్లాలకు బదిలీ చేసుకొని వెళ్ళి పోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదల మానిటరింగ్ రెగ్యులర్ గా చేయాలని, వైద్య సహాయం అవసరం ఉన్న పిల్లలను గుర్తించి, వారికి జిల్లా ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులచే అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. పోషకాహార లోపం గల పిల్లలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో వారికి చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని, ఎన్.ఆర్.సి. యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవసరమైన పిల్లలు, తల్లిదండ్రులు ఉపయోగించుకునే లా చూడాలని అన్నారు. పోషకాహార లోపం గల పిల్లల సంఖ్య రాబోయే రోజులలో తగ్గించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని అన్నారు. ఎన్.ఆర్.సి. సెంటర్, జిల్లా ఆసుపత్రిలోని వైద్య నిపుణులు, బాలామృతం ప్లస్ సరఫరా వంటి చర్యలు పక్కాగా తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులతో రెగ్యులర్ గా చర్చించాలని, ఎన్.ఆర్.సి. సెంటర్ కు వెళితే కలిగే లాభాలను వారికి వివరించాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ మహిళలు, పిల్లలు హాజరు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా 100 శాతం జరిగేలా చూడాలని, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, టాయిలెట్స్ నిర్మాణం అవసరమైన మరమ్మత్తు పనులు సత్వరం పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్తి చేసిన పనులను పరిశీలించి అంగన్వాడీ టీచర్లు సర్టిఫై చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సీడీపిఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 30 రోజుల కస్టడీ బిల్లు.... ప్రతిపక్షాలపై బీజేపీ కుట్ర

- కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు నిదర్శనం
- అవినీతి వ్యతిరేకం కాదు.. విపక్షాలను అణచివేసే చర్య
- చట్టపరమైన విధానాలను తప్పించుకునేందుకు ఎత్తుగడలు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే కుట్రలను తిప్పికొట్టాలి...
- కామ్రేడ్ దొంగల కోటయ్య సంస్కరణ సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం




సి కె న్యూస్ ప్రతినిధి:ప్రజలందరికీ దేశానికి ఉపయోగపడే చట్టాలు చేయాల్సిన పార్లమెంట్.. చట్టపరమైన విధానాలను తప్పించుకునే దిశగా బిల్లులు తీసుకొస్తోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం వ్యాఖ్యానించారు. అవినీతి వంటి తీవ్రమైన నేరారోపణలతో 30 రోజుల పాటు కస్టడీలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రినైనా పదవిలో నుంచి తీసివేసే బిల్లును కేంద్రం పార్లమెంట్ లో బుధవారం ప్రవేశపెట్టిందన్నారు. నేరం రుజువై ఐదేళ్ల పాటు శిక్షపడే అవకాశం ఉండే సెక్షన్లు ఉన్న కేసులో నిందితులు ఎవరైనా 30 రోజుల పాటు బెయిల్ లేకుండా జైలులో ఉంటే పదవి నుంచి తొలగించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణులకు ఈ బిల్లు ఓ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయటమే లక్ష్యంగా ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని ఖండించారు. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన స్థానిక టేకులపల్లి గోశాల సమీపంలో గురువారం ఏర్పాటు చేసిన దొంగల కోటయ్య సంస్కరణ సభలో తమ్మినేని ప్రసంగించారు. అవినీతి, మర్డర్లు, రేపు చేసినవారు ఎవరైనా శిక్ష పడే గొప్ప చట్టంగా సామాన్య జనం భావించే ఈ చట్టం... వాస్తవానికి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వివరించారు.

**ప్రతిపక్షాలను అణచివేసే చర్య**

ప్రతిపక్షాలను అణచివేసే చర్యల్లో భాగమే 130 రోజుల కస్టడీ బిల్లు అని తమ్మినేని తెలిపారు. బీజేపేతర పార్టీలు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అక్కడి ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరించేందుకు ఈ బిల్లు ఓ ఆస్త్రంలాంటిదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే క్రమంలోనూ నాయకులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చు అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ తన చెప్పుచేతల్లో పెట్టుకున్న బీజేపీ కోర్టుల్లోనూ తనకు అనుకూల తీర్పులు ఇప్పించుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యే ఈ బిల్లు అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన వ్యక్తులను ఇంకోదారి లేక తొండిచేసి ఊడబీకేందుకే బీజేపీ ఈ కుట్ర చేస్తోందన్నారు. బీహార్లో 65 లక్షల ఓట్లను తీసివేశారని, దీనిలో ముస్లిం, క్రిస్టియన్, ప్రతిపక్ష పార్టీల ఓట్లే ఉన్నాయని తెలిపారు. ఒక్కో నియోజకవర్గంలో 35వేల ఓట్లు తీసివేస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు గెలిచేదెట్టా అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన తేజస్వీయాదవ్ ఓటే ఓటర్ లిస్టులో లేకపోవడం గమనార్హం అని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ సైతం బీజేపీ ఏజెంట్ మారిపోయి రాహుల్ గాంధీని అఫిడవిట్ ఇవ్వాల్సిందిగా కోరుతోందన్నారు. ఓ పార్టీలో గెలిచి ఇందో పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలుంటే స్పీకర్ నోటీసుకు పోయినాశాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా మంత్రి పదవులు సైతం ఇస్తున్నారని తెలిపారు. క్రిమినల్ నేరాలను విచారించే సీబీఐ, ఆర్థిక నేరాలను విచారించే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లను సైతం బీజేపీ చెప్పుచేతల్లో ఉంచుకుండన్నారు. మాయావతి, లబ్లూప్రసాద్యడవను అరెస్టు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిపక్షాలను లోబర్చుకొని బీజేపీ కాళ్లమీద పడవేసుకునేందుకు ఈ బిల్లు దోహదపడుతుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మురికున్న నేతలు బీజేపీలో చేరగానే నిర్మాతో శు ద్ధి చేసినట్టుగా ఆ పార్టీ తీరు ఉండన్నారు. ఎన్నిచేసినా ప్రతిపక్షపార్టీలు అధికారంలోకి వస్తే ఈ 30 రోజుల కస్టడీ కేసు ఆధారంగా దక్కలో వేసి అనర్హత వేటు వేస్తారన్నారు.

**పెట్టుబడిదారి లక్షణాల్లో భాగమే ఈ కుట్రలు**

ఈ బిల్లు మోడీ బుర్రలో పుట్టిన ఆలోచనో... అమితే చేస్తున్న కుట్రో... ఏ సుప్రీంకోర్టో చేస్తున్న గారడీ కాదని పెట్టుబడిదారుల సహజ లక్షణమే ఇదని తమ్మినేని అన్నారు. ఈ విషయాన్ని 160 సంవత్సరాల క్రితమే మార్క్ చెప్పాడని తెలిపారు. "పెట్టుబడిదారి సమాజం ప్రజాస్వామ్యాన్ని, ఓటుహక్కును, పార్లమెంట్ను, చట్టాన్ని, కోర్టును తన ప్రయోజనాలకు, కార్పొరేట్ శక్తుల లాభాలకు ఉపయోగపడేంతకాలం ఉపయోగించుకుంటుంది. ప్రజాస్వామ్యంగా గొప్పగా చెప్పుకుంటుంది. ఈ వ్యవస్థలేవీ నాకు ఉ పయోగం పడవనుకున్నప్పుడు రద్దు చేసుకుంటూ పోతుంది..' అన్నారు. ఈ ప్రజాస్వామ్య హనాన్ని ఎండగట్టాల్సిన అవసరం ఉండన్నారు. అలా ఎంటగట్టే దమ్ము, ధైర్యం ఉ న్నవారు కమ్యూనిస్టులు అన్నారు. కమ్యూనిస్టుల అవసరం దేశానికి చాలా ఉందన్నారు. దురదృష్టవశాత్తు కమ్యూనిస్టుల శక్తి బలహీనంగా ఉండన్నారు. ఈ వైరుధ్యాన్ని అధిగమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దొంగల కోటయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**జాలీ దయ లేనివాడు కమ్యూనిస్టే కాదు**

కమ్యూనిస్టులను మించిన మానవతావాదులు ఎవరూ లేరన్నారు. కమ్యూనిస్టుల పై బూర్జువపార్టీలు జాలి, దయ లేని మనుషులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు.. మనుషులందర్నీ ప్రేమించే లక్షణం కమ్యూనిస్టులదన్నారు. పేద, ధనిక, కుల, మత, లింగ తారతమ్యాలు లేని సమానత్వ ధోరణే కదా..! కమ్యూనిజం అన్నారు. కమ్యూనిస్టులు కోపం, ద్వేషం పెట్టుబడిదారి వ్యవస్థపైనే అన్నారు. సమానత్వానికి ఆటంకం కల్పించే పెట్టుబడిదారి సమాజాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కమ్యూనిస్టుకు ఉండాల్సిన సహృద్భావపూరిత లక్షణాన్ని పునికిపుచ్చుకున్న వారే కోటయ్య అని పేర్కొన్నారు. జయాపజయాలు, ఆర్థిక తారతమ్యాలతో నిమిత్తం లేకుండా ఆశయ సాధన కోసం తుదికంటా నిలబడేవారు కమ్యూనిస్టులన్నారు. అలాంటి ఉద్యమ స్ఫూర్తి ఉన్న నేత దొంగల కోటయ్యగారు అని తెలిపారు. అంతకుముందు కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**ప్రజా సమస్యలపై పోరాడినా 30 రోజుల కస్టడీ కేసు పెట్టొచ్చు: బి.వెంకట్**

ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుల పైనా 30 రోజుల కస్టడీ కేసు నమోదు చేయొచ్చని, తద్వారా వారు ప్రజాప్రతినిధిగా ఉంటే అనర్హత వేటు వేయొచ్చని వ్యవసాయ కార్మికసంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్ తెలిపారు, పోడుభూముల పోరాటాలు చేసినా, ఇండ్లస్థలాల కోసం ఉద్యమించినా, యూరియా కోసం రైతులు రోడ్డెక్కినా ఈ కస్టడీ కేసు నమోదు చేయొచ్చన్నారు. ప్రజా పోరాటాలను అణచడానికి మోడీ ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందన్నారు. రాబోయే ప్రమాదాన్ని గుర్తెరిగే ఇటువంటి చట్టాలను బీజేపీ చేస్తోందన్నారు. అమెరికా విధానాలతో వ్యవసాయం సంక్షోభంలో పడనుందని, అలాంటి సమయంలో ఉద్యమాలు చేయకుండా ఇటువంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారన్నారు. అమెరికా నిరుద్యోగాన్ని భారతదేశానికి ఎగుమతి చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. ప్రజా ఉప్పెన లెగిసి ప్రభుత్వాన్ని దిగ్బంధించే రోజులు దేశంలో రాబోతున్నాయన్నారు. దాని ముందు మోడీ, బీజేపీ ఏవీ నిలువలేవన్నారు. మరిన్ని ప్రజా, వర్గపోరాటాలు నిర్వహించటమే కోటయ్యకు నిజమైన నివాకులన్నారు. దొంగల కోటయ్య సంస్మరణ సభ సందర్భంగా నవతెలంగాణ ప్రచురించిన ప్రత్యేక సంచికను తమ్మినేని తదితరులు ఆవిష్కరించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు రాజారావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, దొంగల కోటయ్య కుమారుడు, ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు, అల్లుడు డాక్టర్ అల్లాడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# జగన్ ఇప్పటికీ.. ఎప్పటికీ మిత్రుడే.. అదే కారణం

*వైసీపీ అధినేత వైఎస్ జగన్ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోకపోయినా పరోక్షంగా తన సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెడుతున్న ప్రతి బిల్లుకు వైసీపీ ఆమోదిస్తుంది. అలాగే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ మద్దతు ఇస్తూ వస్తుంది. అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు కూడా జగన్ బీజేపీతో సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వానికి కూడా జగన్ పట్ల సానుకూల వైఖరి ఉందంటారు. మరొకవైపు కాంగ్రెస్ కు శత్రువు కావడంతో సహజంగానే తనకు మిత్రుడిగా జగన్ ను బీజేపీ భావిస్తుంది. అందుకే జగన్ పై నమోదయిన అనేక కేసులు నేటికీ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నేతలు కూడా బహిరంగంగానే ఆరోపిస్తారు.*

**ఎన్నిక జరిగితే...**

*తాజాగా మరోసారి ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. ఇండి కూటమి ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. ఈ నెల 21వ తేదీన నామినేషన్లకు తుది గడువు కావడంతో ఇండి కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపాలని ప్రయత్నిస్తుంది. అయితే వైసీపీకి రాజ్యసభలో ఏడుగురు, లోక్ సభలో నలుగురు సభ్యుల బలం ఉంది. మొత్తం పదకొండు మంది సభ్యులు ఉండటంతో జగన్ సహజంగానే ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. ఇప్పటికే కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఫోన్ చేసి జగన్ తో మాట్లాడారు. తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. తాను పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతానని జగన్ చెప్పినప్పటికీ నిర్ణయం బీజేపీ వైపు ఉంటుందన్నది అందరికీ తెలిసిందే.*

**రాహుల్ పై విమర్శలు**

*జగన్ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు, రాహుల్ గాంధీ హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారంటూ ఆరోపించారు. అలాగే ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ జగన్ పై చేసిన విమర్శలతో పాటు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా జగన్ కు శత్రువుగా మారడంతో ఆ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఎంత మాత్రం ఉండదు. అందుకే అందులోనూ ఎన్డీఏకు ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవగల బలం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జగన్ బీజేపీని కాదని ఇండి కూటమి వైపు నిలబడే ఛాన్స్ లేదన్నది ఓపెన్ సీక్రెట్. కాకుంటే పార్టీ నేతల అభిప్రాయం తీసుకుని ప్రకటిస్తామని చెప్పడం మాత్రం కేవలం నామమాత్రమేనని అందరికీ తెలిసిందే.*

**పదేళ్లకు ముందే...**

*2014కు ముందు పార్టీ పెట్టిన తర్వాత బీజేపీ నాయకత్వం నేరుగా జగన్ తో పొత్తు పెట్టుకోవాలని ప్రయత్నించిందన్న ప్రచారం అప్పట్లో బాగానే జరిగింది. అయితే జగన్ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీ పెట్టడంతో పాటు తనను పదహారు నెలల పాటు జైలులో ఉంచారన్న కసి ఆయనలో ఇప్పటికీ ఉంది. అందుకే జగన్ నిర్ణయం బీజేపీకే అనుకూలంగా ఉండనుంది. ఏపీ రాజకీయాలను పరిశీలించిన వారికి ఎవరికైనాజగన్ బీజేపీకి మిత్రుడేనని చెబుతారు. రాజకీయ పరిణామాలు ఎలా ఉన్నప్పటికీ జగన్ మాత్రం కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉండే అవకాశమయితే అసాధ్యమన్నది వాస్తవం. అందువల్ల బీజేపీకి జగన్ ఇప్పుడే కాదు.. ఎప్పటికీ మిత్రుడేనని ఖచ్చితంగా చెప్పాలి.*

# స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

### ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు

### స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే

### తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి

### పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు



వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

# మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాపిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.

**కారణాలు**

జీవనశైలిలో మార్పులు

ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×

ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం

పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి

మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది



కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది

కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

అధిక రక్తపోటును నివారించే మార్గాలు

ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం

మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం

అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం

పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం

అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.

సమయానికి తినడం

ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం

ఎక్కువ ఉప్పును నివారించడం

# ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

### అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు

### తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్

### లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు

### ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.



ఎల్లి అవ్రామ్ యొక్క పూజ్యమైన ఇండోర్ వైబ్

# నితేష్ ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడే!





రామాయణం కథ ఆధారంగా ఎన్నిసార్లు ఎంతమంది సినిమాలు చేసినా, ప్రతీసారీ కొత్త అనుభూతే ఉంటుందని బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ అన్నారు. ఇప్పటికే రామయణం ఆధారంగా పలు సినిమాలు, సీరియల్స్, సిరీస్‌లు వచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, కృతి సనన్ హీరోయిన్ గా బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వంలో ఆదిపురుష్ అనే సినిమా కూడా వచ్చింది. అయితే వాటిలో ఆదిపురుష్ సినిమా విషయంలో కొన్ని తప్పిదాలు జరగడం వల్ల సినిమా దారి తప్పి ఆశించిన ఫలితాల్ని అందుకోలేకపోయింది. ఇప్పుడదే కాన్సెప్ట్ తో బాలీవుడ్ లో రామాయణ అనే సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. సుమారు రూ.4000 కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న ఈ మూవీ 45కి పైగా భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.

**చాలా గర్వంగా ఉంది**

ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ సీతగా సాయి పల్లవి, రావణుడిగా యష్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తుండగా, హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్ కనిపించనున్నారు. రామాయణంలో తన పాత్రపై రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో సన్నీ డియోల్ స్పందించి మాట్లాడారు. రామాయణంలో హనుమంతుడి పాత్రలో నటించడం ఎంతో గర్వంగా ఉందని, తన పాత్ర చాలా ఎంటర్టైనింగ్ గా, ఎనర్జిటిక్ గా మరియు అల్లరితో కూడుకుని ఉంటుందని ఆయన వెల్లడించారు.

**ఎక్కడా రాజీ పడటం లేదు**

త్వరలోనే తన పాత్రకు సంబంధించిన షూటింగ్ స్టార్ట్ కానుందని, ఎప్పుడైనా సరే ఇలాంటి క్యారెక్టర్లు చేయడం చాలా ఛాలెంజింగ్ గా ఉంటుందని, పాత్రలో పూర్తిగా లీనమైతే తప్ప మంచి అవుట్‌పుట్‌ను ఇవ్వలేమని సన్నీ డియోల్ అభిప్రాయపడ్డారు. రామాయణ తో ఆడియన్స్ కు మంచి అనుభూతిని అందించడానికి చిత్ర యూనిట్ నిరంతరం కష్టపడుతోందని, హాలీవుడ్ నిర్మాణ విలువలతో సినిమా చాలా గొప్పగా రూపొందుతుందని, ఏ విషయంలోనూ రాజీ పడటం లేదని ఆయన చెప్పారు.

సన్నీ డియోల్ వ్యాఖ్యల్ని బట్టి చూస్తుంటే డైరెక్టర్ నితేష్ తివారీ ఈ సినిమాను చాలా భారీగా తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. రామాయణంలో ఎంతో కీలకమైన హనుమంతుడి పాత్ర ఎంతో అల్లరిగా ఉంటుందని చెప్తున్నారంటే నితేష్ ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు అర్థమవుతుంది.





సిమ్రాన్ కౌర్ బీచ్ డే ఫ్యాషన్

# ఆ సినిమా వ్యసనమైపోయింది

ఎవరైనా సరే బాధగా ఉంటే ఆ బాధ నుంచి బయటకు రావడానికి పలు మార్గాలను ఎంచుకుంటారు. కొందరు మంచి మ్యూజిక్ వింటే, మరికొందరు ధ్యానం చేస్తారు. ఇంకొందరు వేరే వేరే వ్యాపకాలను ఎంచుకుంటూ ఉంటారు. కానీ హీరో సత్య దేవ్ మాత్రం తాను బాధలో ఉన్నప్పుడు సలార్ సినిమా చూస్తానని, ఎందుకనేది తనక్కూడా తెలియదని చెప్పారు.

**అరేబియన్ కడలితో ప్రేక్షకుల ముందుకు..**

టాలీవుడ్ లో ఎంతో టాలెంట్ ఉన్న యంగ్ నటుల్లో సత్యదేవ్ కూడా ఒకరు. ఎలాంటి పాత్రలోనైనా ఇట్టే ఇమిడిపోగల సత్యదేవ్, ప్రతీ సినిమాకీ కొత్తదనం చూపిస్తూ నటుడిగా ఆడియన్స్ ను అలరిస్తూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తున్నారు. రీసెంట్ గా విజయ్ దేవరకొండ హీరోగా నటించిన కింగ్‌డమ్ సినిమాలో విజయ్ కు అన్న పాత్రలో నటించి మెప్పించిన సత్యదేవ్ ఇప్పుడు అరేబియా కడలి సిరీస్ తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ ప్రమోషన్స్ లో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు సత్యదేవ్.

**సలార్ చూస్తే మామూలైపోతా**

సలార్ సినిమా చూడటం వల్ల వెంటనే తన మానసిక స్థితి మారిపోతుందని, బహుశా ఆ సినిమాలోని మ్యూజిక్ వల్ల అవొచ్చు, లేదంటే ఆ సినిమాలో నటించిన ప్రభాస్ అన్న వల్ల అయినా అయుండొచ్చని, లేదంటే ఆ సినిమాలోని పవర్‌ఫుల్ సీన్స్ వల్లనో తెలియదు కానీ సలార్ చూస్తే బాధ నుంచి బయటపడతానని, కారణం ఏదైనా సరే తనకు సలార్ ఓ వ్యసనంలా మారిందని చెప్తున్నారు సత్యదేవ్. సలార్ సినిమా విషయానికొస్తే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన ఈ సినిమాకు కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించారు. యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ సినిమాలో మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించగా, శృతి హాసన్ హీరోయిన్ గా నటించింది. 2023లో రిలీజైన సలార్ ఆ టైమ్ లో బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లను అందుకున్న విషయం తెలిసిందే.